వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 18 అక్టోబర్ 2023

# డెంగీ జ్వరంతో బాలింత మృతి

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



డెంగీ జ్వరంతో ఓ బాలింత మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రిలో జరిగింది. మొలకలచెరువు మండలం బురకాయలకోట పంచాయితీ బోయమాలపల్లెకు చెందిన ఆనంద భార్య నాగవేణి(24) ఈనెల 11న పురుటినొప్పులతో జిల్లా ఆసుపత్రికి వచ్చింది. వైద్యులు పరీక్షించి శస్త్రచికిత్స చేసి మగబిడ్డను బయటకు తీశారు. అనంతరం నాగవేణికి జ్వరం సోకింది. రక్తపరీక్షల్లో డెంగీ జ్వరంగా నిర్దారణ అయ్యింది. ఆమె పరిస్తితి విషమంగా మారడంతో సోమవారం రాత్రి మృతి చెందింది. ఆసుపత్రి వైద్యులు మెరుగైన వైద్యం అందించకపోవడంతోనే నాగవేణి మృతి చెందినట్లు ఆమె కుటుంబసభ్యులు ఆరోపించారు. వైద్యులతో గొడవపడ్డారు. స్థానికులు కలగచేసుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో వివాదం సమిసిపోయింది. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్ళారు. ఈ మేరకు విచారణ చేస్తున్నట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు.

# రాజరాజేశ్వరీదేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

**చిన్నమండెం, అక్టోబర్ 17(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని ఆర్యవైశ్య బజారులో వెలసిన కన్యకా పరమేశ్వరీ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళ వారం అమ్మవారికి రాజరాజేశ్వరి అలంకారం చేశారు. ఉత్సవాలు అక్టోబర్ 25వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కన్యకా పరమేశ్వరీ ఆలయంలో 11 రోజుల పాటు నిర్వహించుకునే ఈ పండుగలో అన్ని రోజుల పాటు అమ్మవారు వివిధ అలం కారాల్లో భక్తులకు దర్శనమిస్తారన్నారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు పూజా కార్య క్రమం, అభిషేకం మరియు సాయంకాలం 6 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన రోజు అలంకారాలు, వివిధ పుష్పాలతో అలంకరిస్తారని అర్చకులు తెలిపారు. కావున భక్తాదులందరూ ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు.

# ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష



కడప అక్టోబర్ 17, ప్రభాతవార్త

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధేయం మని, పారదర్శకత, అవినీతి రహిత తో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...29వ డివిజన్ కార్పొరేటర్ షైక్.యం.డి. రిజ్వాన్,ఇంచార్జ్ షేక్.జిల్లాన్ ఆధ్వర్యంలో సెవెన్ రోడ్స్ సచివాలయం-1 పరిధిలోని డిప్యూటీ సిఎం నివాసవీధి, మద్రాస్ రోడ్డు నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. 135 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషాకు 29 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబా లను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశిం చారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతం గా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ 29 డివిజన్ షైక్.యం.డి. రిజ్వాన్, ఇంచార్జ్ షేక్.జిల్లాన్, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య, సీనియర్ నాయకుకులు అఫ్జల్ ఖాన్, నగర అధ్యక్షులు నారపు రెడ్డి సుబ్బారెడ్డి, ఈస్ట్ జోన్ అధ్యక్షులు తోట కృష్ణ, నాయకులు రామ్మోహన్ రెడ్డి, జయచంద్రారెడ్డి, పసుపులేటి మనోజ్ కుమార్ ,అరీఫుల్లా, పస్తం అంజి, చాక్లెట్ గౌస్, మహిళా నాయకురాల్లు వెంకట సుబ్బమ్మ,పత్తి రాజేశ్వరి,ములే సరస్వతి, పసుపులేటి విజయకుమారీ,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ పరిహారం చెల్లింపులను వేగవంతం చేయండి : కలెక్టర్ గిరీషా



**మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**

జిల్లాలోని ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఎన్‌హెచ్-71 భూ పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాల యంలో భూ పరిహారం చెల్లింపు విషయంపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదివేడు రిజర్వాయర్‌కు సంబంధించి 1074.63 ఎకరాలు అవసరం కాగా వందశాతం భూసేకరణ చేయ డం జరిగిందన్నారు. వీటిలో పట్టా భూములకు అవార్డు ప్రక్రియ పూర్తి చేశా రన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్రక్రియకు సంబంధించి నివేధికలు తాయరు చేసి కమీ షనర్‌కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌హెచ్ -71 మదనపల్లె నుంచి పీలేరు జాతీయ రహదారికి సంబంధించి భూ సేకరణ పూర్తి అయి ఇప్పటికే అవార్డ్స్ పాస్ చేసి భూములకు పరిహారం చెల్లింపులను వందశాతం పూర్తి చేయా లన్నారు. అవార్డ్స్ పాసు అయిన వాటిలో కొంతమంది భూ యజమానులు, ఎన్ని సార్లు సమాచారం అందించినా పరిహారం తీసుకొని వెల్లడలం లేదని తహాశీల్దార్లు వివరించారు. దీనిపై ఆర్‌బిట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని సంబంధితలకు సమా చారం అందించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పర్మాన్‌అహమ్మద్‌ఖాన్, తహాశీల్దార్లు పాల్గొన్నారు.

# పులివెందులలో మైనర్ బాలిక హత్య

**పులివెందుల రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త**



పులివెందుల పట్టణంలోని ఎన్ఎస్ఎస్ కాటన్‌మిల్లులో మంగళవారం మైనర్‌బాలిక మిలన్‌కుమారి (14) హత్యకు గురైంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. బీహార్ రాష్ట్రం దర్బంగ జిల్లాకు చెందిన మిలన్‌కుమారి పట్టణంలోని ఎన్ఎస్ఎల్ కాటన్ మిల్లులో ఉద్యోగం చేస్తూ ఇక్కడి క్వార్టర్స్ లోనే నివాసం ఉంటోంది. మంగళవారం ఉదయం మిలన్‌కుమారి తన గదిలో విగతజీవిగా పడి ఉండటం చూసిన తోటి కార్మికులు మిల్లు యాజమాన్యానికి తెలియజేయడంతో వారు పోలీసులకు సమా చారం అందించారు. మృతదేహం గొంతు వద్ద తాడు బిగించుకోవడం వల్ల ఏర్పడ్డ గాయం స్పష్టంగా కనపడుతున్నా వారి బంధువులు చెబుతున్న పొంతనలేని సమాధానాలు, మిల్లు యాజమాన్యం మీడియా ప్రతినిధులను సంఘటనా స్థలం వద్దకు అనుమతించకపోవడం అనుమానాలకు బలం చేకూర్చింది. బాధితులు ఇతర రాష్ట్రానికి చెందిన వారు కావడం వల్ల వారిని నయానా, భయానా లోబరు చుకుని కేసును నీరు గారే ్చందుకు చూస్తున్నారన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా విఆరణలో హత్యగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**వెండి గొలుసే ప్రాణం తీసిందా?**

మినల్‌కుమారి మృతి పట్ల పలు కారణాలు వెలువడుతున్నాయి. ఈమె తండ్రి, అతని సోదరుడికి ఒక వెండి గొలుసు చేయించారని, అది మిలాన్‌కుమారి వేసు కున్నట్లు అతని సోదరుడు నా గొలుసు నాకు ఇవ్వాలని అడిగితే ఇవ్వలేదని, దీంతో గొడవపడి మెడలో ఉన్న ఆ గొలుసును అతని సోదరుడు లాగడంతో గొంతుకు బిగుసుకుని చనిపోయినట్లు సమాచారం.

**ఎన్ఎస్ఎల్ యాజమాన్యం పని ఒత్తిడి వల్లే ఆత్మహత్యా?**

మిలాన్‌కుమారి ఎన్ఎస్ఎల్ యాజమాన్యం లోపం వల్లే మృతిచెందిందని అక్కడ పనిచేసే ఉద్యోగులు గుసగుసలాడుతున్నట్లు తెలుస్తోంది. అక్కడ పనిచేసే ప్రధాన వ్యక్తి అయిన మేనేజరు పని ఒత్తిడి పెట్టడం వల్లే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మృతురాలి బంధు వులు మన రాష్ట్రం వారు కాకపోవడం వల్ల వారి వద్ద ఉన్న రాజకీయ, ధన బలంతో ఈ కేసును తప్పుదోవ పట్టించినట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి. కొంత మంది మీడియా వారికి కూడా డబ్బులు ఇచ్చి మేనేజ్ చేసినట్లు సమా చారం. దీనిపై పూర్తి విచారణ జరిగితేనే అసలు విషయం బటయకు వచ్చే అవ కాశం ఉంది. మీడియా వారిని సంఘటనా స్థలంలోకి అనుమతించకుండా అడ్డు కోవడం అందుకు నిదర్శనంగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**యాజమాన్యంపై కేసు నమోదు చేయని పోలీసులు**

మైనర్ బాలికలతో కార్మిక చట్టానికి విరుద్దంగా పనిలో పెట్టుకున్న ఎన్ఎస్ఎల్ యాజమాన్యంపై బాల కార్మిక చట్టం ప్రకారం పోలీసులు కేసు నమోదు చేయక పోవడం యాజమాన్య, రాజకీయ ధన బలానికి నిదర్శనంగా ఇక్కడి ఈ ప్రాంత వాసులు చెప్పుకుంటున్నారు. ఎన్ఎస్ఎల్ యాజమాన్యం మీడియా వారిని, ఇతర అధికారులు ఏనాడూ కంపెనీలోకి అనుమతించకపోవడం జరుగుతోంది. ఇప్పుడు జరిగిన సంఘటనను బట్టి చూస్తే ఎన్ఎస్ఎల్ యాజమాన్యం బాల కార్మికులను కంపెనీలో పనిచేయించడం వలన ఇతరులను అనుమతించలేదని అనుమానాలను బలపరుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కంపెనీలో పనిచేసే కాఋకుల పని, అక్కడ ఉన్న మౌలిక సదుపాయాల గురించి విచారణ చేసి కంపెనీపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ఓ వైపు ఉత్సవం..... మరో వైపు టాఫిక్ కష్టాలు



బద్వేలు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

- నడిరోడ్డుపైన ఆటోల హంగామా
- పోలీసుల మాటకూడా లెక్కచేయని ఆటో డ్రైవర్లు
- భయాందోళనకు గురిచేస్తున్న ఆటోలు
- పోలీసుల హెచ్చరికలు బేఖాతరు

పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా రీత్యా ఆటోల హంగామా అంతా ఇంతా కాదు. ఇరుకైన రోడ్ల మధ్య ఆటోలు నిబంధనలు పాటించక పోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈమధ్య కాలంలోనే కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ యుగంధర్ ఆటో డ్రైవర్లకు నిబంధనలపై హెచ్చరికలు జారీ చేసినా వాటిని బేఖాతరు చేస్తున్నారు. ఒకటికి, రెండు సార్లు పోలీసులు సమావేశాలు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని సూచించారు. కానీ ఒక్క ఆటోడ్రైవర్ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా హంగామా చేస్తున్నారు. ఒక్కపక్క ఉత్సవం ప్రారంభమై పట్టణమంతో ప్రజల రద్దీతో ఉండగా మరో పక్క ఆటోల హంగామా, ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. సెలవులు కావడంతో విద్యార్థులంతా ఇంటికి చేరుకున్న తరుణంలో ట్రాఫిక్ పట్టణంలో పెరిగిపోయి ఇబ్బందలు పడుతుంటే ఆటోల హడావుడి అంతా ఇంతా కాదు. పోరుమామిళ్ల రోడ్డులో ఉత్సవ హం గామాలో ప్రజలు ఉంటే వందల ఆటోలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు న్నాయి. సాయంత్రం కాగానే భక్తుల రద్దీతో పోరుమామిళ్ల రోడ్డు కిటకిట లాడు తుంటే అక్కడే నడిరోడ్డుమీద ఆటోలు పెట్టి ఎటూ పోకుండా కాలయాపన చేస్తూ ఇతర వాహనాలకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తేలా చేస్తున్నాయి. ఆటోవారితో వాధిస్తే గొడవలకు దిగుతున్నారు తప్ప వారు చేసుకునే ప్రయత్నాలు సరిదిద్దుకునే ప్రయత్నాలు జరగడంలేదు. ఇదిలా ఉంటే మైదుకూరు రోడ్డు, నెల్లూరు రోడ్డు వెడల్పైన హైవే రోడ్డు ఉన్నప్పటికీ కూడా నడిరోడ్డుమీద ఆటోలు పెట్టి ఇతర వాహనాలకు ఆటంకం కలిగిస్తున్నారు. మైదుకూరు రోడ్డులో పోలీసులు అక్కడే ఉన్నా ఆటోలను పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారు. నాలుగురోడ్ల కూడలిలో నలుగురు హోంగార్డులను ట్రాఫిక్‌ను నియంత్రిం చేం దుకు ఏర్పాటు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతోంది.ఇలాంటి సమయంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ యుగంధర్ ట్రాఫిక్‌పై దృష్టిపెట్టకపోతే బద్వేలులో నానాటికి పెరుగుతున్న జనాభాతో పాటు ఆటోల హంగామాతో ప్రజలు ఇబ్బం దులకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నిత్యం పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నా ఆటోల వలన అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారంటే దీనిని బట్టి ఆటోవాళ్లు ఎంత ఇబ్బందులకు గురిచేస్తున్నారో అర్ధమవుతుంది. పోలీసులు వస్తున్నా రని తెలిసి కూడా ఆటోల వారు పక్కకు వెళ్లకుపోవడం , ఒకవేళ వెళ్లినా మళ్లి యదాతదంగా నడిరోడ్డుపైనే పెట్టడం జరుగుతోంది. ఇప్పటికైనా పోలీసులు ఆటోవారి నుంచి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

# శ్రీ కృష్ణదేవరాయల వర్ధంతి

**రాజంపేట అక్టోబర్ 17, ప్రభాతవార్త**



శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి సందర్భంగా మంగళవారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు గారు రాజంపేట పాత బస్టాండ్ సర్కిల్ నందు గల శ్రీకృష్ణదేవరాయలు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశభాషలందు తెలుగు లెస్స అని రాయలసీమ ను రతనాల సీమగా మార్చిన మహారాజు. దక్షిణ భారత దేశం మొత్తాన్ని పరిపాలన చేసిన హంపి విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు వారు. ఆయన ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచే ధీరదిగ్గజం అదేవిధంగా ఈరోజు ఈ కార్యక్రమం జనసేన కార్యకర్తలతో జనసేన నాయకులతో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట నాయకులు శింగంశెట్టి నరేంద్ర, మాజీ జడ్పి టిసి యల్లటూరు శివరామరాజు ఆకుల చలపతి, పివిఆర్ కుమార్, ఇడిమడకల రామా, పత్తి నారా యణ, కడవకూటి సుధాకర్, తోట సురేష్, చల్లా మధు, మౌలా, మన్నేరు వెంకటసుబ్బయ్య, పత్తి వెంకట సుబ్బయ్య, మల్లెం సుబ్బయ్య, పలుకూరి శంకర్, అబ్బిగారి గోపాల్, లతీఫ్, కిచ్చ గారి శివయ్య, రాజా, దర్బార్, హరి, చిట్టే భాస్కర్, రామా శ్రీను, శివం, కొమ్మినేని తేజ, గుర్రం కొండ నరసింహులు, మార్కెట్ శివయ్య, కె. ప్రభాకర్, కృష్ణయ్య, పాల్గొన్నారు.

# మేడాకు లైన్ క్లియర్

## రాజంపేటలో నవంబరు 29న సిఎం పర్యటన

**రాజంపేట అర్బన్, అక్టోబరు 17 ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లి వైసిపి అభ్యర్థిగా మేడా మల్లికార్జునరెడ్డికి అధిష్టానం లైన్ క్లియర్ చేసింది. ఈ మేరకు మేడాకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చి నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. రెండు రోజుల క్రితం సిఎంఒ నుంచి మేడాకు పిలుపు వచ్చింది. సోమవారం ఈ మేరకు మల్లికార్జునరెడ్డి రాష్ట్ర సలహా దారుడు సజ్జల రామక్రిష్ణారెడ్డితో భేటీ అయ్యారు. తాజాగా ఐప్యాక్ సర్వే నివేదిక ను ఈ భేటీలో ప్రస్తావించినట్లు తెలిసింది. రాజంపేట టిక్కెట్ కోసం మేడాతో పాటు జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అల్లుడు గాలివీటి మదన్‌రెడ్డిలు ప్రయత్నిస్తున్నారు. వీరితో పాటు బెరైటీస్ మైనింగ్ చేసే మాజీ టిటిడి ఛైర్మన్ ఆకేపాటి చెంగల్‌రెడ్డి మనవడు విక్రమ్‌రెడ్డి అభ్యర్థి త్వాన్ని కూడా వైకాపా అధిష్టానం పరిశీలించినట్లు తెలిసింది. విక్రమ్‌రెడ్డితో సిఎం, సజ్జల ఇద్దరు కూడా సిఎంఒకు పిలిపించుకుని చర్చించినట్లు సమాచారం. మైనింగ్ వ్యాపారంలో ఉన్నానని, ఈ దఫా తాను రాజకీయాల్లోకి రావాలంటే ఇబ్బంది అవుతుందని చెప్పినట్లు సమాచారం. వీరి విజయావకాశాలపై ఐప్యాక్ సర్వే కూడా చేసింది. గత కొన్నిరోజులుగా ఆకేపాటి, గాలివీటి ఇద్దరు టిక్కెట్‌రేసులో ఉన్నామనే కాకుండా టిక్కెట్ తనకేనని కూడా సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. ఈనేపథ్యం లో నియోజకవర్గ అభ్యర్థిని ఖరారు చేసే విషయంలో జాప్యం చేసినట్లు అయితే ఆశావహులైన అమర్, మదన్‌లు వర్గాలుగా మారి పార్టీలో గ్రూపులు ఉన్నాయనే సంకేతాలు ప్రజల్లోకి వెళతాయని అధిష్టానం భావించినట్లు తెలుస్తోంది. అందువల్ల పార్టీకి నష్టం చేకూరే అవకాశాలు ఉన్నాయనే నిర్ణయానికి వచ్చి అభ్యర్థి విషయంలో స్పష్టత ఇచ్చేందుకు పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. సిఎం ఆదేశాలతో సజ్జల రామక్రిష్ణారెడ్డి మేడాను పిలిపించి సుధీర్ఘం గా మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను చర్చించారు. ఐప్యాక్ సర్వే రిపోర్టుతో పాటు వివిధ సర్వే నివేదికల్లో వెల్లడైన పరిస్థితుల గురించి సమీక్షిం చినట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే కూడా నియోజకవర్గంలో ఇటీవల చోటు చేసుకున్న కొన్ని రాజకీయ పరిణామాలను వివరించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. అవన్ని అదిష్టానం చూసుకుంటుందని, అన్ని మండలాల్లో పార్టీ నాయ కులందరిని కలుపుకుని పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. నియోజకవర్గంలో స్థానిక సమస్యలపై చర్చించారని సమాచారం. దీనికి సంబంధించిన నివేదిక కూడా కోరినట్లు తెలిసింది. నవంబరు 29న సిఎం రాజంపేట పర్యటన ఉంటుందని సిఎంఒ ఎమ్మెల్యేకు వెల్లడించినట్లు తెలుస్తోంది. అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, పులపత్తూరులో వరదబాధితుల ఇళ్ల నిర్మాణ పనుల పర్యటనలో భాగంగా సిఎం ప్రారంభిస్తారని సమాచారం. సిఎం పర్యటనలో మరి కొన్ని అభివృద్ధి పనులను కూడా చేర్చుతారని తెలిసింది. రాష్ట్రంలో వివిధ నియో జకవర్గాల పర్యటనలోనే ఇటీవల సిఎం అసెంబ్లి అభ్యర్థులను వచ్చే ఎన్నికల్లో అభ్యర్థినిగా ప్రజలకు పరిచయం చేసి ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. రాజంపేట అసెంబ్లి అభ్యర్థిగా మేడా మల్లికార్జునరెడ్డిని కూడా సిఎం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

# శ్రీదుర్గాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన వాసవీ మాత అమ్మవారు





**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూడవరోజు మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి తెల్లవారుజామునండి వివిధ రకాల ప్రత్యేక పూజలను వేద పండితులు బోయలకుంట్ల సుబ్బ నరసయ్య, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు, అనంతరం రాత్రి శ్రీ దుర్గా దేవి అలంకారంతో వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు ప్రత్యేక ఉభయ దాత లుగా కీ!!శే!! కనుమరుల పూటీ గురునాథం, అమ్మవారి శాల కమిటీ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజా, వాయుగుండ్ల శ్రీనివాసరావు, తోటమ్ శెట్టి శేషగిరిరావు, చిన్ని నాగేంద్ర, శ్రీ భవాని శంకర్ ఫ్రైడ్ గ్రామ్ మిల్ కొలిశెట్టి కృష్ణయ్య కుటుంబ సభ్యు లకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాల ను అందజేశారు, ఆలయానికి వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కె,వి సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజుతోపాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యే క ఏర్పాటు చేసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు, భక్తులు భక్తిశ్రద్ధలతో వాసవి మాత అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పిం చుకుని తమ మొక్కలను తీర్చుకున్నారు, కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం, మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**కమిటీ సభ్యులను సత్కరించిన కొలిశెట్టి నాగరాజు :** దసరా ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక ఉభయ దాతలను బ్యాండ్ మేళా తాలాలతో అమ్మవారి శాలకు తీసుకువెల్లేందుకు విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులను ఆర్యవైశ్య వర్తక్ సంఘం సెక్రటరీ కోలిశెట్టి నాగరాజా కృష్ణయ్య కుటుంబ సభ్యులు పలువురు కమిటీ సభ్యులను సాధరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు కార్యక్రమం లో ఆర్యవైశ్య ప్రముఖులు యాదల కృష్ణమూర్తి మునగ పద్మనాభం పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త
ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు



రాయచోటి అక్టోబర్ 17, ప్రభాతవార్త
అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

## సిటిఎంలో జనసేనచే కరపత్రాలు పంపిణీ

మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



రూరల్ మండలం సిటిఎం గ్రామ పంచాయితీలోని గుట్టమీద ఉన్న ఎస్‌సి కాలనీలో మంగళవారం జనసేన పార్టీ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్, దారం అనితలు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించాలని కోరారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నిరు. కార్యక్రమంలో నాయకులు గోపాలక్రిష్ణ, శంకర్, నాగరాజు, మల్లికార్జున, వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం మల్లికార్జున సర్కిల్‌లోని శ్రీక్రిష్ణ దేవరాయ విగ్రహానికి నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

## ముంపు బాధితులకు న్యాయం చేస్తాం : ఎంపి

కురబలకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



ముదివేడు రిజర్వాయర్ ముంపు బాధితులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం కురబలకోట వద్ద ఏర్పాటు చేసిన చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపిని ముదివేడు రిజర్వాయర్ ముంపు బాధితులు రుషివ్యాలీ క్రాస్ వద్ద కలుసుకొని తమ గోడును విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపి వారితో మాట్లాడుతూ సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ ఉన్నందువల్ల నష్టపరి హారం చెల్లింపులో జాప్యం జరుగుతోందని తెలిపారు. పంటనష్ట పరిహారం కూడా చెల్లించి ఆదుకొంటామని తెలిపారు. ఆయన వెంట అంగళ్ళు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్ర శేఖర్‌రెడ్డి, ఎంపిపి దస్తగిరిసాబ్, ఆర్‌ఈసి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## మాదిగల పాదయాత్రకు వెళ్ళిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రామసముద్రం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు మహాజన మాదిగల పాదయాత్రకు తరలివెళ్ళారు. మాదిగల మాదిగ ఉపకులాల అభివృద్ధి కోసం ఎస్సీ వర్గీకరణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అంతిమ యుద్ధ పోరాటానికి ఈ పాదయాత్రను తలపెట్టామన్నారు. ఇందుకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు గంగాధర్, ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జ్ విశ్రాంత ఉపాధ్యాయులు కొండప్ప, ప్రధాన కార్యదర్శి సుధాకర్, మండల అధ్యక్షులు విశ్వనాథ్, లక్ష్మీపతి, అశోక్, పాల్గొన్నారు.

## చదవడం మా కిష్టం

కురబలకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



దసరా సెలవుల్లో స్థానిక గ్రంథాలయంలో చదవడం మా కిష్టం అన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి చంద్ర శేఖర్ నాయక్ తెలిపారు. ఈనెల 15నుంచి 24వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సెలవు దినాల్లో విద్యార్థులు స్థానిక గ్రంథాలయానికి విచ్చేసి పుస్తకపఠనం అలవర్చు కోవాలని గ్రంథాలయ అధికారి కోరారు. ఇందులో భాగంగా పుస్తకపఠన కార్యక్రమంలో ఇంగ్లీష్, స్పోకన్, డ్రాయింగ్, విద్యార్థులు నిర్వహించారు.

## పేదల ఆర్యోగానికి ప్రభుత్వం పెద్దపీట

నిమ్మనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు సింగల్‌విండో అధ్యక్షులు అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరం నిమ్మనపల్లె మండలం వెంగం వారిపల్లెలో మంగళవారం సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈశిబిరంకు 654మంది ప్రజలు ఆరోగ్యపరీక్షలు చేయించుకొన్నారు. కంటిపరీక్షలు చేసి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈరోజు ప్రపంచ ఆకలిరోజుగా ప్రకటించాలని వ్యవసాయ కూలీల రాష్ట్ర కార్యదర్శి అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి, సింగిల్‌విండో ఛైర్మెన్, పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్, సర్పంచ్, రమేష్‌బాబు, దీక్షితరాణి, రాజేశ్వరిలు హాజరైనారు.

## సైబర్ సెక్యూరిటిపై పరిశోదనలు చేయాలి

కురబలకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ క్రమ్‌లను అరికట్టడానికి ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోదనలు నిర్వహించాలని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. మంగళవారం మిట్స్ కళాశాలలో సైబర్ సెక్యూరిటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు వివిద పద్దతుల్లో ప్రజల నుంచి డబ్బులను కాజేస్తున్నారని తెలిపారు. కంపెనీలు, బ్యాంకులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై సైబర్ దాడులు ఎక్కువ అయ్యాయన్నారు. ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచనలు సూచించింది. కానీ నేరాలు మాత్రం తగ్గలేద న్నారు. దీనిపై విద్యార్థులకు పేపర్ ప్రెజెంటేషన్, స్కిట్స్‌పై పోటీలు నిర్వమించి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విభాగాదిపతులు డాక్టర్ గంగాదేవి, గౌతంలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దళితులను దగ్గరకు తీసుకున్నది వైఎస్ కుటుంబమే

పులివెందుల, అక్టోబరు 17, ప్రభాతవార్త :



పులివెందులకు సైకిల్‌యాత్రకు వచ్చిన సింగనమలకు చెందిన ఎస్సీ నాయకుడు ఎం.ఎస్.రాజు.. ఎమ్మెల్సీ అనంతబాబును అంతమొందిస్తే ప్రతి దళితుడు ఇంటింటికి రూ.100 తీసుకుని రూ.10కోట్లు ఇస్తామని చెప్పి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం తగదని మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, కౌన్సిలరు పార్నపల్లె కిషోర్‌లు అన్నారు. పులివెందులలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజంగా అనంతబాబు తప్పు చేసి ఉంటే పోలీసులు, కోర్టులు చూసుకుంటాయని, శిక్షించ డానికి నీవెవరు అని ప్రశ్నించారు. ఇలాంటి రౌడీ విధానాలకు పాల్పడడం మంచిది కాదన్నారు. దళితులకు పెద్దపీట వేసిది వైఎస్ కుటుంబం అన్నారు. పులివెం దులలో కౌన్సిలరు నుండి మార్కెట్‌కమిటి ఛైర్మన్, కార్పొరేషన్ ఛైర్మన్, తదితర పెద్ద పదవులను కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చాన్నారు. పులివెందులలో ఫ్యాక్షన్ కోరలను తుంచేందుకు విద్యాశాలలు ప్రారంభించిన ఘనత వైఎస్ కుటుంబ సభ్యులదే అన్నారు. పులివెందులలోనే కాదు.. లోకేష్ బాబు, చంద్రబాబునాయుడు, బీటెక్ రవి ఇలా ఎవరు పాదయాత్ర కాదు కదా.. పొర్లు దండాలు పెట్టినా తెదేపా జెండా ఎగరదని అన్నారు. కుప్పంలో కూడా వచ్చే ఎన్నికల్లో తెదేపా జెండా ఎగరదు అన్న విషయాన్ని తెలుసుకుంటే బాగుం టుందని తెలిపారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నామట్టి నాదేశం

ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త



దేశ స్వాతంత్ర సమర యోధులను స్మరించు కుంటూ నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని ఈ కార్యక్రమాన్ని రూపొందించిన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి యువత ధన్యవాదాలు తెలిపాలని అన్నమయ్య జిల్లా రాజంపేట కోర్టు అడిషనల్ జ్యుడీషియల్ మెజి స్ట్రేట్ పసుపులేటి శంకర్ అన్నారు. ప్రొద్దుటూరులో నెహ్రూ యువజన కేంద్రం , వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిం చారు. 100 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు ర్యాలీగా మండల పరిధిలోని నరసింహపురం గ్రామం వరకు తీసుకెళ్లి అక్కడ కలశాలలో మట్టిని సేకరించారు. దేశ నాయకుల వేషాదరణలో చిన్నారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మెజిస్ట్రేట్ మాట్లాడుతూ చరిత్ర శాశ్వతమైనదని చరిత్రను తెలుసుకోవాలని కోరారు. మణికంఠ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి సేకరించిన మట్టిని ఢిల్లీలోని అమృత్వాటిక స్మృతి వనం ఏర్పాటు చేస్తారని ఈనెల 31వ తేదీన ఈ కార్యక్రమం దేశ ప్రధానమంత్రి నిర్వహిస్తా రని వివరించారు. అలాగే ప్రతి మండలం నుండి 3 మంది సభ్యులు ఢిల్లీకి వెళతారు మన కడప నుంచీ ప్రాతినిధ్యం వహిస్తారన్నారు కార్య క్రమంలో వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కె రామ్మోహన్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై సిద్ధార్థ్ , వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, నెహ్రూ యువజన కేంద్రం జిల్లా స్వచ్ఛంద సేవకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాళ్లసీమను వ్యవసాయ, సాహితీ శిల్పకళా క్షేత్రాలుగా తీర్చిదిద్దిన రాయలు

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త

సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీ కృష్ణ దేవరాయల వర్ధంతి సందర్భంగా స్థానిక అగస్త్యేశ్వర ఆలయ సమీపంలో ఉన్న వారి విగ్రహానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రచయితల సంఘం జిల్లా కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ,జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవ రాయలు రాళ్ళ సీమలో వ్యవసాయాన్ని, సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. కాలువలు చెరువులు తవ్వించి వ్యవసాయం, అష్టదిగ్గజాలను పోషించి సాహిత్యానికి చేయూత నందించారు. చదరంగం, తోలుబొమ్మలాట కళాకారులను ఆదు కున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్, వారధి మధు, గండికోట బాబా, ఎర్రగుంట్ల శ్రీనివాసులరెడ్డి, ప్రముఖ భాగవతార్ యడవల్లి రమణయ్య పాల్గొన్నారు.

## టిడిపి భారీ ర్యాలీ

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు చేస్తున్న "అనంతపురం నుంచి అమరావతి" సైకిల్ యాత్రకి మద్దతు గా ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రెండువేల మందితో ప్రొద్దుటూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ మహిళా టిడిపి అధ్యక్షురాలు భోగాల నారాయణమ్మ, రాజుపాలెం మండల టిడిపి నాయకుడు ధన రెడ్డి విశ్వనాథరెడ్డి, పర్లపాడు టిడిపి నాయకుడు నల్లదిమ్మ చౌరెడ్డి, విలువలు పద్మనాభరెడ్డి, బోడల బాబుల్ రెడ్డి ప్రొద్దుటూరు పట్టణ మండల రాజుపాలెం మండల టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముక్తి రామలింగేశ్వరంలో దసరా ఉత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త

శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తిరామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు దసరా ఉత్సవాల సందర్భంగా మూడవరోజు ఉదయము శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీముక్తిరామలింగేశ్వర స్వామికి విశేషముగా అభిషేకాలు జరిగినవి.దేవస్థానము నందు సాయంత్రం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారము తో దర్శనం ఇచ్చారు మరియు మహిళలచే లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగినది

## శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్థానిక శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగ అన్న దాన సత్రం నందు శ్రీకృష్ణదేవ రాయల 494 వర్ధంతి సందర్భంగా సంఘం అధ్యక్షులు గోశెట్టి పిల్ల నారాయణ గారి శ్రీరాములు రాయల్ శ్రీకృష్ణదేవ రాయలు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన స్మరించుకున్నారు కొనియాడారు అన్నదాన కార్యక్రమం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు రాయలసీమకు ఎన్నో చెరువులు కుంటలు కట్టించిన మహనీయుడు గుడులు గోపురాలు కట్టించిన మహనీయుడు అన్నారు. కార్యక్రమంలో కోశాధికారి ఆకుల కొండయ్య రాయల్, ఉప కోశాధికారి శీలం సింగయ్య గారి రామ్మోహన్ రాయల్, కోనేటి సుబ్బరాయుడు రాయల్ అంబిశెట్టి వెంకట సుబ్బయ్య రాయల్ పాల్గొన్నారు.

## వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

పులివెందుల రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త



శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా పులివెందులలోని వికలాంగుల కార్యాలయంలో బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

పులివెందుల రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం అని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. పులివెందులలోని నగరిగుట్ట, బాకరాపురం అర్బన్ హెల్త్ కేంద్రాలలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆయా కేంద్రాలలో 301, 278మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరికి వైద్య సిబ్బంది మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలిక అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త
శ్రీ రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకారం

## లోను, బెట్టింగ్, డేటింగ్ యాప్‌లు నిషేధించాలని ఎస్పీకి వినతి

పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్తః

లోన్‌యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు, డేటింగ్‌యాప్‌లు నిషేదించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టీఎల్ వెంకటేష్ మంగళవారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అవగాహన కార్యక్రమంకు హాజరైన ఎస్పీ కష్ణారావుకి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ చాలా మంది నిరుద్యోగ యువకులు, విద్యార్థులు లోన్, బెట్టింగ్, డేటింగ్ యాప్‌ల మోజులో పడి తమ జీవితాలను నాశనం చేసుకున్న పరిస్థితి మన జిల్లాలో ఉందన్నారు. మూరుమూల గ్రామాల్లో సైతం మొబైల్ ఫోన్ల ప్రభావం వల్ల యువకులు ఈయాప్‌ల బారినపడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటూ మానసికంగా ఇబ్బంది పడుతూ కొన్ని చోట్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి యాప్‌లు నిషేదించాలని వారు కోరారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం జగన్ ధ్యేయం

### రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్త



రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయ మని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. వాల్మీకి పురం పట్టణం నాయక్‌వీధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చారని ప్రతి గడపకు కార్పో రేట్ తరహా నాణ్యమైన వైద్యాన్ని అందించి పేదలకు వైద్యాన్ని అందు బాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం పిల్లల చదువులు భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఉప సర్పంచి కేశవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో వాల్మీకి పురంలో రూ.7కోట్లు నిధులతో కార్పోరేట్ తరహాలో అత్యాధునిక హంగులతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నేత చింతల ఆనందరెడ్డి, సర్పంచి గంగులమ్మ, ఏట హేమలత, పంచాయతీ ఈఓ ఉదయ్‌కుమార్ నాయకులు రాయుడు, ఆనంద్, సాదిక్, వైద్యులు, సచివాలయ, పంచాయతీ, అంగన్‌వాడీ వైద్య సిబ్బంది, వలం టీర్లు పాల్గొన్నారు.

## అందరి ఆరోగ్యం సంరక్షించడమే జగనన్న లక్ష్యం

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామొహిద్దీన్

ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యాన్ని సంరక్షించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని మున్సిపల్ చైర్పర్సన్ సిఎస్ ఖాజా మోహిద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిన్నా రోడ్ లోని ఒళ్ళు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఆయన వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో ఏ ఒక్కరు అనా రోగ్యాల పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండాలన్నదే ఆయన ఆకాంక్ష అన్నారు రూపాయి ఖర్చు లేకుండా దాదాపు 63 రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో కాంపౌండర్లు వైద్య బృందాలచే మందులు అందించడం అభినంద నీయం అన్నారు. అవసరమైన వారికి సెక్స్ చికిత్సలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఫిక్ గౌస్ పాల్గొన్నారు.

## ఆహారశైలిపై ప్రజలకు అవగాహన కల్పించండి

### కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష

ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త



పొద్దుటూరు పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఆహార శైలిపై ప్రజలకు అవగాహన కల్పించాలని 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష వైద్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ఉద్దేశం ప్రజలందరికీ ఆరోగ్యానికి సంరక్షించడం అన్నారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలంతా పాల్గొని ఆరోగ్యానికి సంరక్షించుకోవాలని కోరారు ఉచిత మందులతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు ప్రభు త్వమే భరిస్తుందన్నారు ఆరోగ్యస్రక్షలో పాల్గొన్న ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది జాగ్రత్త వహించాలన్నారు రాష్ట్ర ప్రజల కుటుంబ సభ్యులుగా ఎక్కువ బాధ్యతతో ప్రేమతో చూసుకుంటున్న జగనన్నని తిరిగి ముఖ్య మంత్రిగా చేసుకునే ఆవశ్యకత ఉంద న్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సత్యం జిలాని భాష వైసిపి నాయకులు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

## విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని ఎస్ఈకి వినతి

జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త



జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని గ్రామాల్లో అన్ని రకాల విద్యుత్తు సమస్యలు పరిష్కరించా లని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఎస్.రమణకు బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు మండలంలో మోరగుడి ఎస్సీ కాలనీ, అంబవరం ఎస్సీ కాలనీ, గూడెంచెరువు రాజీవ్ నగర్, గొరిగెనూరు, గండికోట, పెద్దముడియం మండలం, మైలవరం మండలం తదితర గ్రామాల్లో విద్యుత్తు సమస్యలున్నాయని ముఖ్యంగా జమ్మలమడుగు పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కన 33 కేవీ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ దశలోనే కొన్ని లీగ్ కారణాల ద్వారా ఆగిపోయిందని దీని ద్వారా మున్సిపాలిటీలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. సమస్యను పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అందుకు ఎస్ఈ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు షేక్ షరీఫ్, ఒరుగంటి పెద్దులయ్య పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త
ప్రొద్దుటూరు చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ధైర్యలక్ష్మీదేవి అలంకారం

## అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి

### విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి

వీరబల్లి అక్టోబర్ 17, ప్రభాతవార్త



వీరబల్లి మండల కేంద్రంలోని బొక్కలగడ్డలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో బోదకొటాలతో పాటు సర్వం కోల్పోయిన నూర్ బీ అనే బాధిత వృద్ధురాలిని ప్రభుత్వం ఆదుకొని సత్వరమే ఆ వృద్ధురాలు కు పక్కా ఇళ్ళు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని విఆర్డీఎస్ ఛైర్మెన్ సురేంద్రా రెడ్డి ప్రభు త్వాన్ని కోరారు. మంగళవారం ఆయన అగ్నిప్రమాదంలో దగ్ధం అయిన బోద కొటంను పరిశీలించి, జరిగిన ప్రమాదాన్ని బాధిత వృద్ధురాలిని అడిగి తెలుసు కున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నూర్‌బీ అనే బాధిత వృద్ధురాలు కొన్నేళ్ల క్రితం భర్తను కోల్పోయి, మతిస్థిమితం లేని కుమారుడు దర్బార్‌తో కలిసి బోదకొట్టంలో గడుపుతూ నెలనెలా వస్తున్న పింఛన్ తో జీవనం సాగిస్తూ వస్తోందని ఈ క్రమంలో ఈ అగ్నిప్రమాదంలో ఉన్న బోద కొట్టం పూర్తిగా కాలిపోగా ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు, ఇంటి సామాగ్రి తోపాటు దాచుకొని ఉన్న కొంత నగదు, బంగారు మంటల్లో కాలిబూడిదై పోయాయన్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి బాధిత వృద్ధురాలిని ఆదుకోవాలని సురేంద్రా రెడ్డి కోరారు. ఈయన వెంట టిడిపి బీసీ నాయకులు తుమ్మల రమేష్, చలమా రెడ్డి, మాతంగి రవి కుమార్ ఉన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయలు 494వ వర్ధంతి



కడప అక్టోబర్ 17, ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయలు ప్రజా రంజక పాలన అందించారని డిప్యూ టీ సీఎం అంజాద్ భాష, మేయర్ కే సురేష్ బాబు అన్నారు. మంగళ వారం శ్రీకృష్ణ దేవరాయలు 494 వ వర్ధంతి సందర్భంగా వైసిపి నాయకులు తోట కృష్ణ ఆధ్వర్యంలో కడప నగరంలోని కృష్ణ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకనిగా శ్రీకృష్ణదేవ రాయలను అభిమానిస్తారని అన్నారు. ఆంధ్ర బూజుడుగా, సాహితీ సమరం సార్వభౌముడిగా కన్నడ రాజ్యరామ రామనగా కీర్తింపబడిన శ్రీకృష్ణ దేవ రాయలు అన్నారు. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని పిలువబడి ఆయన పాలన విస్తరణ ఏకీకరణ ద్వారా వర్గీకరింపబడినది అన్నారు. ఆయన పాలనలో విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించి యాత్ర వృత్తాంతాలు మాత్రమే కాకుండా రాజు సమర్థుడైన పరిపాలకుడు మాత్రమే కాకుండా ఒక అద్భుతమైన జనరల్ కూడా అని చూస్తున్నాయి అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో నిలిచిపోయే పాలన అందించారని వారు ఆయనను కొనియాడారు.

## ప్రజలవద్దకే వైద్యసేవలు : సర్పంచి జీనత్‌షఫీ

పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్త



ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే జగనన్న ధ్యేయం అన్నారు. ప్రజల మేలైన ఆరోగ్య సరంక్షనే ప్రధాన ధ్యేయంగా సాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సేవల్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవాలని సర్పంచి జీనత్‌షఫీ, డాక్టర్ రమేష్‌రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పీలేరు సచివాలయం ఒకటిలో నిర్వహించే వైద్యశిబిరంలో వీరు పాల్గొని ప్రసంగించారు. వైద్య శిబిరంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మొత్తం 561 మందికి వైద్య నిపుణులతో చికిత్స పొంది మందులు పంపినీ చేయడం జరిగింది. ఐదు మందిని మెరుగైన చికిత్స కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రికి రెఫరల్ చేసినట్లు డాక్టర్ రమేష్‌రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శివ, కీళ్ల ఎముకలు, వ్యాధి నిపుణులు డాక్టర్ సందీప్‌కుమార్, స్త్రీల వైద్యనిపుణులు డాక్టర్ ప్రసన్న లక్ష్మీ, డాక్టర్ సతీష్‌కుమార్ మొదలగువారు పాల్గొని సేవలు అందించారు. పర్యవేక్షకులు శ్రీను, కష్ణయ్య, కుసుమ, సీహెచ్‌ఓలు ఏఎన్ఎంలు ఆశ కార్య కర్తలు, వివిధ వార్డు వలంటీర్లు, డేటా ఆపరేటర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సురక్ష ద్వారా 410 మంది రోగులకు వైద్య సేవలు

చాపాడు అక్టోబర్ 17, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 410 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. మండలం లోని అన్నవరం గ్రామ సచివాలయ పరిధిలో మంగళ వారం వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య సేవలు పొందారు. వివిధ రకాల వైద్య పరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి వైద్యులు డాక్టర్ తేజ పరీక్షించి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ నాయుడు మండల అధ్యక్షులు లక్ష్మయ్య, సచివాలయాల కన్వీనర్ అన్నవరం రామ్మోహన్ రెడ్డి, బొలెరోభాష, వైద్యసిబ్బంది భాస్కర్, రమేష్ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన



ప్రొద్దుటూరు రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి అంగన్వాడి టీచర్లు బాల్య వివా హాలపై మంగళవారం 20 వార్డు లోని మోడంపల్లి ఉర్దూ హై స్కూ ల్లో అవగాహన కల్పించారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి మాట్లాడుతూ జగన్నా సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్క వార్డులో బాలవిహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఆమె తెలిపారు బాల్య వివాహాలు నిర్వహించడం వల్ల కలిగే అనర్థాలు చాలానే ఉన్నాయని సరైన వయసుకు వచ్చిన తర్వాతే వివాహం చేయాలని తల్లిదండ్రులకు ఆమె వివరించారు 18 సంవత్సరాలు అమ్మాయికి నిన్నకుండానే కొందరు వివాహం చేస్తున్నారన్నారు అతి వారిపై కఠించండి తీసుకుంటామని ఆమె హెచ్చరించారు అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు దాటిన తర్వాతే వివాహం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు బాల్య వివాహాలు చేయడం వలన బాలికలు రక్తహీనకు గురికావడం జరుగుతున్నాయన్నారు మానసికంగా శారీరకంగా సామాజికంగా ఎదుగుదల ఉండదని బరువు బాధ్యత లేకుండా చిన్న పిల్లగా ఉన్నవారికి ఒక్కసారిగా బాల్య వివాహాల పేరుతో పెద్దరికం రావడంతో వీరు మానసికంగా పరిపక్వత చెందలేదని ఆమె తెలిపారు అందు వలన అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరం దాటకుండా వివాహం చేయడం చట్ట ప్రకారం నేరమన్నారు. చదివే ముద్దు బాల్య వివాహం వద్దు అనే నినాదంతో ముం దుకు వెళ్లాలని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించాలని వారు తెలిపారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి, స్వప్న, గౌసియా, శారద, కృష్ణవేణి, శ్వేత, మహిళా పోలీస్ జ్యోతి పాల్గొన్నారు

## బాబుకు జరిగిన అన్యాయాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్తాం

– ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, అమీర్‌బాబు, ఉమాదేవి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ నాయకుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై ప్రజల ముందుకెళ్తామని తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, అమీర్‌బాబు, ఉమాదేవి, జనసేన నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, డా.కృష్ణ కిశోర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు వివరించే విధంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ వైవీస్ట్రీట్‌లోని వ్యాపారుల వద్దకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టుతో 33 రోజులు అయినప్పటికీ న్యాయం అందలేదని కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై మండిపడ్డారు. లోకేష్‌కు మద్దతుగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలతో మమేకమై ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రతి తెదేపా కార్యకర్త కలిసి నాయకులు అండగా నిలవాలని కోరారు. త్వరలో ఆయన మంచి ఆరోగ్యంతో రాష్ట్రంలో మళ్లీ పరిపాలన చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గౌస్, నక్కల శివరాం, జయరాంరెడ్డి, ఓబుల్‌రెడ్డి, కొండా సుబ్బయ్య, వెంకటేష్ యాదవ్, ఆమూరి బాలదాసు, లాయర్ శివశంకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, మామిళ్ల శివ, అశోక్, నభీకోట శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ విజయ్, సుధాకర్‌రెడ్డి, వీరభద్రయ్య, బాబా ఫకృద్దీన్, భవన కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటయ్య, పిచ్చయ్య, రవిశంకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ కాలనీ సూరి, వీరకుమార్, మహిళా నాయకురాలు స్వర్ణలత, మీనాక్షి, నిర్మల, మాధవీ, ఉమాదేవి, మాలిని, పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబుతో నేను కార్యక్రమంలో నేతలు

కడప వైద్యవిభాగం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



బాబుతో నేను అంటూ కడప నగరంలోని డివిజన్–2లో వైఎస్ఆర్ కాలనీ ప్రజలకు చంద్రబాబు అక్రమ అరెస్టుపైన తెదేపా నేతలు వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి ఘన నివాళి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



కడప నగరంలోని కృష్ణా సర్కిల్‌లో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులను తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వాసవీ అలీ, కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, మైనార్టీ నాయకులు రఫీఖాన్, సయ్యద్ నూర్, అహ్మద్, 6 డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ల శివ, ఉక్కాయపల్లె శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని ఎస్ఈకి వినతి

జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త:



జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని గ్రామాల్లో అన్ని రకాల విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఎస్.రమణకు బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు మండలంలో మోరగుడి ఎస్సీ కాలనీ, అంబవరం ఎస్సీ కాలనీ, గూడెంచెరువు రాజీవ్ నగర్, గొరిగెనూరు, గండికోట, పెద్దముడియం మండలం, మైలవరం మండలం తదితర గ్రామాల్లో విద్యుత్తు సమస్యలున్నాయని ముఖ్యంగా జమ్మలమడుగు పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కన 33 కేవీ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ దశలోనే కొన్ని లీగ్ కారణాల ద్వారా ఆగిపోయిందని దీని ద్వారా మున్సిపాలిటీలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. సమస్యను పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అందుకు ఎస్ఈ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు షేక్ షరీఫ్, ఒరుగంటి పెద్దులయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌చెకప్‌లకు విశేష స్పందన

కలికిరి, అక్టోబరు 17, ప్రభాతవార్త:



కలికిరి–కలకడ రోడ్డు మార్గంలో ఉన్న కపిలేశ్వర్‌ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కపిలేశ్వర్ ఆసుపత్రి 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రి వైద్యులు శివప్రసాద్, ఆయన సతీమణి డా.ఆర్.ఎం.హిమబిందుల ఆధ్వర్యంలో ప్రత్యేక మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ట్రాసౌండ్ స్కాన్ అండ్ టుడీఏకో టెస్టులలో అత్యంత అనుభవం గల వైద్యులను ఆసుపత్రికి పిలిపించి రూ.8వేలు అయ్యే ఖర్చును రూ.3200కే రోగులకు చెకప్‌లు చేయించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేశారు. ఈ చెకప్‌లకు కలికిరి మండలం నుంచే కాకుండా జిల్లాలోని మండలాల నుంచి అధిక సంఖ్యలో రోగులు వచ్చి మాస్టర్ హెల్త్ చెకప్‌లు చేయించుకోవడంతో కార్యక్రమం విజయవంతమైంది.

## అన్నపూర్ణాదేవిగా దుర్గా మాతాజీ

రామాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని నీలకంఠారావుపేట సమీపంలో ఉన్న శ్రీదుర్గాసాయినగర్‌లో కొలువైన శ్రీ సద్గురు దుర్గా మాతాజీ సోమవారం అన్నపూర్ణాదేవిగా అలంకారంలోనూ, నీలకంఠారావుపేట శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో శ్రీఅన్నపూర్ణ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. బెంగళూరుకు చెందిన వేద పండితులచే ఉదయం నుంచి మహా గణపతి పూజలు, గంగపూజ, నవగ్రహాల పూజ, కలశస్థాపన, అభిషేక పూజలు, జపాలు, హోమాలు తీర్థప్రసాదాలు, మహా మంగళహారతి భక్తులకు అందించారు. రాత్రికి చక్ర పూజ కుంకుమార్చనలు చేశారు. పలు ప్రాంతాల నుంచి దర్బార్ సాయి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## గొప్ప పరిపాలనాధ్యక్షుడు శ్రీకృష్ణదేవరాయలు

రాజంపేట అర్బన్, అక్టోబరు 17 ప్రభాతవార్త

ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప పరిపాలనదక్ష్యుడిగా శ్రీకృష్ణదేవరాయలు చరిత్రకెక్కారని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయులు పేర్కొన్నారు. మంగళవారం పాతబస్టాండులోని కృష్ణదేవరాయలు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాలలు వేసి నివాళుర్పించారు. జోహార్ కృష్ణదేవరాయలు అంటూ తెలుగుదేశం నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర భంగా వారు మా ట్లాడుతూ కృష్ణదేవరాయలు నాటి కాలం స్వర్ణయుగమన్నారు.చెరువులు కట్టించా రని, రాజ్యాన్ని సుభిక్షంగా పరిపాలించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గన్నే సుబ్బనరసయ్య, దగ్గుపాటి మణి, బాసినేని వెంకటేశ్వర్లు, అబూబకర్, సంజీవరావు, ప్రతాప్‌రాజు, చంద్రమౌళి, బాలాజి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

– సీడీపీవో పద్మజ

రామాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



బాల్య వివాహాలను నిర్మూలిద్దాం దేశాన్ని కాపాడుకుందాం అని లక్కిరెడ్డిపల్లె సీడీపీవో పద్మజా తెలిపారు. రామాపురంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీవో ముఖ్య అతిథిగా హాజరై బాల్య వివాహాలపై వెలుగు సిబ్బంది డ్వాక్రా మహిళలు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మహిళా పోలీసు స్టేషన్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు స్టేషన్ ఎదురుగా మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాల వరకు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహాలు చేయరాదని తెలిపారు. ఎస్సై కొండారెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్క మహిళలకు అవగాహన కల్పించి తమ వంతు కర్తవ్యం నిర్వహించాలన్నారు. ఏపీఎం దేవసేన మాట్లాడుతూ అమ్మాయిల పట్ల ఎటువంటి వివక్షత చూపకుండా అబ్బాయిలతో సమానంగా చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మజారాణి, సుజాతారెడ్డి, హుసేన్‌మ్మ, ఈఓపీఆర్డీ ఉషారాణి, ఆర్ఐ రవికుమార్, సీసీలు వీవోలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరం విజయవంతం

కలికిరి, అక్టోబరు 17, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని పెద్దఎల్లంపల్లెలో మంగళవారం ఫార్మర్ ప్రొడ్యూసర్స్ మాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా డా.భార్గవి పశువులకు పరిస్థితిని బట్టి మందులను ఇవ్వడం జరిగింది. యదకు వచ్చిన ఆవులకు సూదులు వేశారు. గ్రామంలోని అన్ని పశువులను ఒక చోటకు చేర్చి పిడదల మందు స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ విష్ణుతేజ, వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణవేణి, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ మాస్ సంస్థ సిబ్బంది శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

## సచివాలయాల నిర్మాణాలపై ముమ్మర తనిఖీలు

తంబళ్లపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయాల నిర్మాణాలపై ఎంపీడీఓ సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మంగళవారం మండలంలోని కన్నెమడుగు తంబళ్లపల్లె, కుక్కరాజుపల్లి, ఎద్దులవారిపల్లి సచివాలయాల నిర్మాణాల పనుల నిర్వహణపై ఎంపీడీవో సురేంద్రనాథ్, పంచాయతీరాజ్ ఏఈ హరినాథ్, ఉపాధి హామీ ఏపీవో అంజనప్పలు తనిఖీ చేశారు. సచివాలయాల నిర్మాణాలు ఏ స్థాయిలో ఉన్నాయో విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసంపూర్తిగా ఉన్న సచివాలయాల పనుల నిర్వహణపై పూర్తి స్థాయిలో నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. మండలంలోని కొటాలతో పాటు మరో నాలుగు సచివాలయాలు పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆయన వెంట కార్యదర్శులు నరసింహులు, గాయత్రి, సుమతి, సుశీల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లయ్యకొండలో టీటీడీ అర్చకుల ప్రత్యేక పూజలు



తంబళ్లపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండలో మంగళవారం తిరుపతి తిరుమల దేవస్థానానికి చెందిన అర్చకులు మహాశివుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలతో పాటు అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు, సహస్ర నామార్చన నిర్వహించి స్వామి వారి అనుగ్రహం పొందారు. అదే విధంగా కొండలో సమీపంలోని గౌరమ్మ గుడి, కొండకింద వెలుగు మల్లమ్మ గుడి, వినాయకుని గుడి, వీరన్న గెవిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, దేవాదాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు శాస్త్రోక్తంగావారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ అదాలత్ వినియోగదారులకు ఓ వరం



పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్తః

ప్రత్యేక విద్యుత్ అదాలత్ వినియోగదారులకు ఓ వరమని ఈఅదాలత్‌ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఛైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజినేయమూర్తి తెలిపారు. ఏపీఎస్‌పీడీసీఎల్ డివిజన్ ఎగ్జిగూటివ్ ఇంజినీరు కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్‌నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఎగ్జిగూటివ్ ఇంజినీరు ఎం. మునిచంద్ర మాట్లాడుతూ వినియోగదారుల సమస్యత పరిష్కారం కోసం ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అదాలత్‌కు పీలేరు మండలం నుంచి 4, కలికిరి, యర్రావారిపాలెం నుంచి ఒక్కొక్క సమస్యను వినియోగదారులు విద్యుత్ అదాలత్ దష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఇందులో నాలుగు సమస్యలను వెంటనే పరిష్కరించగా మిగిలిన రెండు సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని విద్యుత్ అదాలత్ ఛైర్మన్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఛైర్మన్‌తో పాటుఆర్థిక విభాగం సభ్యులు రామమోహన్‌రావు, సాంకేతిక విభాగం సభ్యులు ఎస్ఎల్ ఆంజనీకుమార్, కన్జుమర్ విభాగం సభ్యురాలు గాయం ఈశ్వరమ్మ, పీలేరు డివిజన్ పరిధిలోని పీలేరు, కలికిరి వాల్మీకిపురం, కలకడ, గుర్రంకొండ, కేవి.పల్లె, చిన్నగొట్టిగల్లు, వై.వి.పాలెం మండలాలకు చెందిన విద్యుత్ అధికారులు, వినియోగదారులు హాజరైయ్యారు.

## గ్యారేజీ నందు డిప్యూటీ సీఎంఈ ఆకస్మిక తనిఖీ



పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్తః

స్థానిక డిపో ఆవరనంలోని గ్యారేజీ నందు మంగళవారం డిప్యూటీ సీఎంఈ నాగేశ్వరరావు ఆకస్మికంగా తనికీచేశారు. ప్రతి సెక్షన్ తనికీ చేసి బస్సులను తనికీ, విలువైన సూచనలు, సలహాలు తెలియజేశారు. అనంతరం మెకానికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించి వారిని ఉద్దేశించి బస్సుల మరమ్మతులు సకాలంలో చేసి బస్సులు దారి మద్యలో నిలిచిపోకుండా బస్సు కండీషన్‌గా ఉండేందుకు చూడవలెనని ఇంధన పొదుపు, టైర్ జీవిత కాలం పెంచుకుని డిపోపై అదనపు ఖర్చును నియంత్రించ వలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు బండ్లకుమార్, గ్యారేజీ ఇన్‌చార్జి హరినాధరెడ్డి, బాలసుబ్రమణ్యం, జనార్ధన్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలి

– అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి



రాయచోటి, అక్టోబరు 17, ప్రభాతవార్త:

రాయచోటి పట్టణ పరిసర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రమాద స్థలాలను గుర్తించి భద్రతా చర్యలు తీసుకోవాలని పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై ఎస్ఎండీ రఫీని ఆదేశించారు. రాయచోటి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ రికార్డులను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని మదనపల్లి రోడ్డు గున్నికుంట రోడ్డు మరియు అవసరమైన పలు ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సుధాకర్‌రెడ్డి ఆదేశించారు. పట్టణంలో ట్రాఫిక్‌పై అప్రమత్తంగా ఉండాలని సిగ్నల్ లైట్స్ దగ్గర కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై పోలీసులు పాల్గొన్నారు.

## వినయ్‌కుమార్‌కు ఘన సత్కారం

రాయచోటి, అక్టోబరు 17, ప్రభాతవార్త:



ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా ఏపీలోని కృష్ణా జిల్లా కూచిపూడి గ్రామంలో ఘనంగా నిర్వహించిన పద్మభూషణ్ అవార్డు గ్రహీత డా.వేంపటి చిన్న సత్యం జయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సేవ్ కూచిపూడి ఆర్టిస్టు శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు వారు ఘనంగా నిర్వహించిన కూచిపూడి డే కార్యక్రమంలో వినయ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. జిల్లా ప్రాజెక్టు అధికారి ఆంజనేయ ప్రసాద్ మరియు కూచిపూడి డే నిర్వాహకురాలు భావన, ఘంటసాల పవన్‌కుమార్, వినయ్‌కుమార్ గత నాలుగు సంవత్సరాలుగా భారతీయ సంప్రదాయాలు ప్రోత్సహించేందుకు విద్యార్థులకు ఉచితంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినందుకు వినయ్‌కుమార్‌ను గౌరవంగా సత్కరించారు.

## పోలీసులను అభినందించిన సీఐ

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని కేసులో ముద్దాయి ప్రొద్దుటూరు మీనాపురం గ్రామానికి చెందిన గిడ్డంగి రసూల్ సుమారు 5 సంవత్సరాల నుంచి కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతుండగా పోలీసులు శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డిలు కలిసి రసూల్‌ను నెల్లూరులో అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం కోర్టులో హాజరు పరిచినందుకు సీఐ రమణారెడ్డి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారికి నగదు రివార్డులు అందజేయడం జరిగింది. తగిన రివార్డు కోసం ఏఎస్పీ ప్రేరణ కుమార్ ద్వారా ఎస్పీకి సిఫార్సు చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా శ్రీరాములు ఎంపిక

కడప వైద్యవిభాగం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా గుండ్లకుంట శ్రీరాములను ఎంపిక చేయడంతో ఆయన ప్రమాణ స్వీకారానికి పీసీసీ కార్యనిర్వహణ అధ్యక్షులు ఎన్.తులసిరెడ్డి హాజరయ్యారు ఈ మేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పీసీసీ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు తులసిరెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. పీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని రానున్న కాలంలో ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ దేశానికి దిక్సూచి లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

దువ్వూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయ పరిధిలో అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని ఎంపీపీ జయచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పెద్ద జొన్నవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 344 మందికి వైద్య చికిత్సలు, పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వీరిలో 11 మందికి మెరుగైన వైద్య సేవలు గుర్తించి వారిని ప్రొద్దుటూరు, కడప ఆసుపత్రులకు పంపుతున్నట్లు తెలిపారు. నీలాపురం గ్రామంలో ఇటీవల జ్వరాలు ఎక్కువగా రావడంతో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ తదితర వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సురేష్‌బాబు, రోహిణి, సాయి, శ్రీనివాస్, తేజా, తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు నిర్వహించారు.

## మహిళా పోలీసులతో సమావేశం

కలకడ, అక్టోబరు 17ప్రభాతవార్తః



స్థానిక కార్యాలయంలో ఎస్సై తిప్పేస్వామి ఆధ్వర్యంలో మహిళా పోలీసుల కు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అధికారుల సూచనలను, ప్రాధాన్యతలను వారికి తెలియజేశారు. డ్రగ్స్, బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై ఆయా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం : ఎంపిపి

వీరబల్లి అక్టోబర్ 17, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు మంగళవారం మండలంలోని పెద్దివీడు పంచాయతీలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సచివాలయం దగ్గర నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలంటే ముందు ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ఆకాంక్ష అన్నారు. పేదవాని సంతోషమే ఆయన సంతోషమన్నారు దాదాపు 400 మందికి ఈ కార్యక్రమం ద్వారా వైద్యం అందించారు. ఉదయం నుండి సాయంకాలం వరకు వైద్య సేవలు అందిం చారు. హాజరైన ప్రజలకు భోజన వసతి కల్పించారు ఈ కార్యక్రమం సర్పంచ్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ రాజంపేట నియోజకవర్గం వైసీపీ నాయకులు మదన్‌రెడ్డి మండల వైసీపీ నాయకులు వీరనాగిరెడ్డి సొసైటీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి స్థానిక నాయకులు విశ్వనాథరెడ్డి సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ వడ్డీకే బంగారుపై రుణాలు

చిన్నమండెం, అక్టోబర్ 17ప్రభాతవార్త:



వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో తక్కువ వడ్డీకే బంగారుపై రుణాలు లభిస్తున్నాయని ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డిలు అన్నారు. సోమవారం చిన్నమండెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోబంగారు రుణాల మంజూ రులో పరపతి సంఘ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డితో కలిసి ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డిలు పాల్గొన్నారు. అవసరం, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు అధికారులు, స్థానిక నాయకులు, సీఈఓ వీరభద్రస్వామి, రైతులు

## రైతులకు అవగాహనా కార్యక్రమం

గాలివీడు, అక్టోబర్ 17ప్రభాతవార్త:



పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహనా కార్యక్రమం మండల పరిధిలోని గల గోపనపల్లి గ్రామంలో డీఆర్సీ ఏడీఏ శ్రీకాంత్, సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ పీరు సాహెబ్‌లు రైతులకు వేరుశనగ పంటపై అవగాహన కల్పించారు. వేరుశనగ పంటలో అధిక దిగుబడులు సాధించడం, చీడపీడల నివారణ చర్యలు వంటివి పలు వాటిపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రైతులకు సలహాలు సూచనలను తెలియజేశారు. వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల ద్వారా రైతులు మంచి పంట దిగుబడిని సాధించవచ్చన్నారు. అనంతరం మండలంలోని ఆయా ఆర్బీకే వ్యవసాయ సహాయకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మురళీధర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వేరుశనగ పంటలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు రైతులకు వివరించారు. అదే విధంగా అంతర పంటలు వేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు వివరించారు.కార్యక్రమలో ఆర్బీకే సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సిమెంట్ గోడలు కూల్చివేత

పుల్లంపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంలో పశువుల ఆసుపత్రి ఎదురుగా మార్కెట్‌కమిటి స్థలాన్ని లీజుకు తీసుకున్న విషయం లో నిర్మించిన గోడలను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి కూల్చివేసినట్లు స్థలాన్ని లీజుకు తీసుకున్న మడగలం శ్రీనివాసులు అనేవ్యక్తి పుల్లంపేట పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. పుల్లంపేట శివాలయం వీధికి చెందిన మడగలం శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా ఇటీవలే ఎపి ప్రభుత్వం నియమించింది. శ్రీనివాసులు పుల్లంపేట గ్రామంలో ఉన్న 293 సర్వేనంబరు పైకి 5 సెంట్లు మార్కెట్‌కమిటి స్థలాన్ని లీజుకు తీసుకున్నాడు. ఆ స్థలంలో తాత్కాలికంగా రూములు నిర్మించడానికి గత 2 వారాల నుంచి 10 అడుగుల ఎత్తు మేరకు సిమెంట్ గోడలను నిర్మించారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కట్టిన సిమెంట్ గోడలను కూల్చివే యడం జరిగిందని ఆ ఫిర్యాదు మడగలం పేర్కొన్నారు. రాత్రికి రాత్రే కొంతమం ది గుర్తు తెలియని వ్యక్తులు ఈ గోడలను కూల్చివేయడంతో మంగళవారం నియోజకవర్గంలోని కొంతమంది దళిత నాయకులు పుల్లంపేటకు చేరుకుని గోడలను కూల్చిన స్థలంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులకు అగ్రవర్ణాలవారు అన్యాయం చేశారని, న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేస్తానని, అందరూ తనకు న్యాయం

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

ఓబులవారిపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం బాలిరెడ్డిపల్లెలో ఎంపీడీవో విజయారావు వైసీపీ నాయకులు బాబుల్‌రెడ్డి, ఏటీఎం ఆర్మగం ఆధ్వర్యంలో మంగళవారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించి అనంతరం భారీగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలను తల్లిదండ్రులు బాగా చదివించి వారికి ఉన్నత భవిష్యత్తు ఇవ్వాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళలు, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

## కృష్ణయ్య మృతి బాధాకరం

– ఎమ్మెల్యే కొరముట్ల

ఓబులవారిపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం కొర్లకుంట దళితవాడకు చెందిన మొగిలి కృష్ణయ్య(75) మృతి బాధాకరమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకొని కృష్ణయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత నాయకులు, కడప జిల్లా ఏపీ టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకం అధికారులకు ఘనంగా వీడ్కోలు

రాజుపాళెం,అక్టోబర్17,ప్రభాతవార్త.



మండల కేంద్రమైన రాజుపాళెం స్త్రీశక్తి భవనంలో మంగళవారం బదిలీ అయిన ఉపాధిహామి పథకం అధికారులకు ఎంపిడిఓ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏపిఓ లక్ష్మీనారాయణ అధ్యక్షతన కార్యాలయ అధికారుల,సిబ్బంది విడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించి వారిని శాలువాలతో పూలమాలలతో సత్కరించారు.ఈకార్యక్రమంలో బదిలీ పైన కమలాపురంనకు వెళ్ళిన గంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల పదవీకాలంలో బదిలీ ప్రక్రియ సాధారణం అయినా ఒకచోట కొన్నిసంవత్సరాలు కలిసి పనిచేసిన అధికారులు,సిబ్బందిని విడిచి వెళ్ళటం కుటుంబసభ్యులకు దూరం అయినట్లు ఒక ప్రక్కన బాధఉంటం సహజం అనితెలిపారు.ఏఅధికారి అయినా ప్రభుత్వ కార్యకలాపాలను నెరవేర్చుటకు కార్యాలయ సపఉదో ్యగులు,సిబ్బంది కలిసి కట్టుగా టీం వర్కు చేస్తే అవలీల గా విజయవంతం చేయవచ్చని తెలుపుతూ ఇక్కడ ఉపాధిహామి పథకం లక్ష్యంను సాధించుటమే కాకుండా జిల్లాస్థాయిలో గుర్తింపు పొందామన్నారు.ఎంపిడిఓ వెంకటరెడ్డి మాట్లాడుతూ బదిలీ అయిన వారి పనితీరు,అందరు కలిసి సాధించిన లక్ష్యసాధనలో కీలక పాత్ర పోసించిన వారిని కొనియాడారు.ఇప్పుడు బాధ్యలు చేపట్టిన వారుకూడా టీంవర్కుగా పనిచేసి ఇంకా బాగా పనిచేయాలని తెలిపారు.ఏపిఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాజుపాళెం నాన్ పొటెన్సియల్ మండలం అయినా పొటెన్నియల్ మండలాలకు దీటుగా పోటి పడి డ్వామాలో గుర్తింపు పొందిన విధంగానే మనందరం కలిసికట్టుగా అదేవిదంగా మందుకు పోదామని తెలిపారు.బదిలీ అయిన ఏపిఓ గంగయ్య,ఇసి జగన్‌మోహన్‌రెడ్డి, టిఏలు ప్రభాకర్,వలి,అన్నపూర్ణబాయి,సిఓలు బాలుఉగ్రం,సురేష్,లసేవలను కొనియాడి శాలువాలుకప్పి పూలమాలలతో సత్కరించి ఘనంగా విడ్కోలు పలికారు.

## సిద్దమ్మ తల్లి ఆలయంలో వైభవంగా దసరా ఉత్సవాలు

గోపవరం,అక్టోబర్ 17 ప్రభాతవార్త;



మండలంలోని నెల్లూరు బద్వేలు ప్రధాన రహదారిలో వెలశిన మహిమాణ్విత శ్రీ సిద్దమ్మ తల్లి ఆలయంలో మంగ్లవారం మూడవరోజు దశరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమేసుల రాగసుదా, సిద్వేశ్వరప్రసాద్‌ల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది,ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్దప్రసాదాలను అందచేసారు.భక్తులకు కొంగు బంగారం అయిన ఈ తల్లిని దరి ్శంచుకొన్నంత మాత్రానే ్న చీడ పీడలు తొలగి పోతున్నాయి.ప్రతి నిత్యం అధిక సంఖ్యలో ఈ తల్లిని భక్తులు దర్శించుకోని తరీస్తూంటారు.భక్తులకు అవసరమైన మౌళిక సదుపా యాలను ఆలయ నిర్మాణ దాత సిద్దేశ్వర ప్రసాద్ ఏర్పాటు చేసారు.ఈ దసరా ఉత్సవాలలో అదిక సంఖ్యలో భక్తులు పాల్గొని సిద్దమ్మతల్లి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఆంజనేయ స్వామికి పూజలు

జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త:



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం మైలవరం మండలం జి.ఉప్పలపాడు గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి వారిని తెదేపా నాయకులు ప్రత్యేక పూజలు చేసి కోరుకున్నారు. సుప్రీంకోర్టులో అక్రమ కేసు క్రాస్ పిటీషన్ విచారణ ఉంది. కాబట్టి క్రాస్ పిటీషన్ కొట్టివేయాలని దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొండయ్య యాదవ్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరాజు, మాజీ ఎంపీటీసీ నరసింహులు, లక్ష్మయ్య, సంజీవరాయుడు, బాల పుల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, చిన్న, నవీన్, పాపిరెడ్డి, మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి

దువ్వూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త:



సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏపీకి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఏపీ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మైదుకూరు వైకాపా సమన్వయకర్త నాగిరెడ్డిలు అన్నారు. మంగళవారం దువ్వూరులోని కల్యాణమండపంలో జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలలో 95శాతం నెరవేర్చామన్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలు ఎందుకు కావాలో మద్దతు సంపాదించాలన్నారు. వ్యవసాయం విద్య, వైద్యం తదితర వాటికి ఎనలేని సేవలు చేశామన్నారు. డ్వాక్రా మహిళలకు చెప్పిన విధంగా వైఎస్ఆర్ ఆసరా, చేదోడు, చేయూత పథకాలు అమలు చేసిన ఘనత జగన్‌దే అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంతో ఇంటింటా ఆరోగ్యం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ఇంటింటా ఆరోగ్యం ఉంటుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ప్యారానగర్ సచివాలయ పరిధి జడ్పిహైస్కూల్‌లో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యం కోసం పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నూర్ అజాం, కౌన్సిలర్లు కరీముల్లా, శివయ్య, డిష్ రామక్రిష్ణారెడ్డి, ఎస్‌వి.రమణ, బేబివెల్‌కం చంద్రశేఖర్, ఆర్‌వి.శివారెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ షరీఫ్, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ పథకాలు అమలుపై ఆర్బీకే సిబ్బందితో సమావేశం

జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించినట్లు మండల స్థాయి అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బీకేల వారీగా శనగ పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో 1175 క్వింటాళ్ల శనగ విత్తనాలు ఆర్‌బీకే సిబ్బంది రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఏవైనా రైతుల నుంచి అభ్యంతరాలు వస్తే స్వీకరించి వాటిని పున:పరిశీలన చేసి జాబితాను సరిదిద్దాలని తెలిపారు. రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అన్ని రకాల సేవలను వారికి అందించాలని సిబ్బందికి సూచించారు. విత్తన శుద్ధి గురించి రైతులకు అవగాహన కల్పించి వారితో విత్తనశుద్ధి ప్రక్రియ చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆర్బీకే సిబ్బందికి సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నట్లు ఏవో తెలిపారు. రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయలకు ఘనంగా నివాళి

బద్వేల్, అక్టోబరు 17, ప్రభాతవార్త:

శ్రీకృష్ణదేవరాయల 494 వ వర్ధంతి సందర్భంగా బలిజ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నెల్లూరు రోడ్డులో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు బలిజలకు ఒక ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడిచి సేవ చేస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డివి), ప్రధాన కార్యదర్శి కొర్రపాటి సురేంద్ర, ఉపాధ్యక్షుడు కొంకుల వెంకటరమణ, కొంకుల రాంబాబు,సింగంశెట్టి వెంకటసుబ్బయ్య గుర్రాల హరికృష్ణ, చిన్ని సుబ్బారావు, పెద్ది సుధాకర్, బాషికాల శ్రీనివాసులు, పెరుగు వెంకటయ్య, ఎల్ఐసి సుబ్బారావు, పండుగల శీను ఇంకా కొంతమంది బలిజ కుటుంబీకులు పాల్గొని కృష్ణదేవరాలకు నివాళులర్పించారు.

## గాయిత్రీదేవి అలంకరణలో గర్నిమిట్ట యల్లమ్మదేవి

కేవి.పల్లె, అక్టోబరు 17 ప్రభాతవార్త;



మండలంలోని గర్నిమిట్టలో వెలసిన శ్రీగర్నిమిట్ట యల్లమ్మ దేవిని గాయిత్రీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈసందర్భంగా అర్చకులు సురేష్‌శర్మ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయం వద్ద భక్తులు చెక్కభజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల వైకాపా యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

ఆరు దుంగలు, కారు స్వాధీనం

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకుని 8 మంది స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఐ చిరంజీవులకు చెందిన మురళీధర్‌రెడ్డి టీం సోమవారం ప్రొద్దుటూరు, ఖాజీపేట సెక్షన్‌లో కూంబింగ్ చేపట్టింది. పత్తూరు ఫారెస్ట్ బీటు పరిధిలో పత్తూరు సమాధుల వద్ద కొంతమంది వ్యక్తులు కారులోకి ఎర్రచందనం దఉుంగలు లోడు చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టి అక్కడే ఉన్న దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్మగ్లర్లు తమిళనాడుకు తిరువన్నామలై పోలూరు తాలూకాకు చెందిన శక్తివేల్ చిన్నస్వామి, రాజేంద్రన్, జమునామత్తూఉ తాలూకాలోని భాస్కర్, అజిత్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, వెల్లియన్, అనైకట్లు తాలూకా లోని రాజామని, ముత్తు, శేఖర్, చిన్నస్వామిలుగా గుర్తించారు. వీరిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారిస్తున్న ఎస్సై రఫీ రిమాండ్‌కు తరలించారు.

## వాహనదారులు నిబంధనలు పాటించి ప్రయాణాలు చేయాలి

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూమపానంకు దూరంగా ఉండాలి

జిల్లా ఎస్పీ కష్ణారావు ఐపిఎస్

పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్త;




వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కష్ణారావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో విద్యార్థులతో ట్రాఫిక్ నియమాలు ప్రమాదాలు, మత్తుపదార్థాలు, దూమపానాలుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్పీగారు మాట్లాడుతూ వాహనదారులు సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలని ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ప్రమాదాలు నివారించడం మన చేతుల్లో ఉందన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ డ్రైవింగ్,ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ నుంచి సౌండ్ రావడం లాంటి డ్రైవింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. 60 శాతం ప్రమాదాలలో యువతే ఉన్నారు. కావున మద్యం, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని రెప్పపాటు జరిగే ప్రమాదాలతో దూరంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ మహబూబ్‌బాషా, పీలేరు సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై నరసింహుడు, వ్యవసాయ సలహాదారులు బోదేషా వలి, సీఎన్ఆర్ కళాశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి, రేవూరి జువెలర్స్ అధినేత సుధీర్ , పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :



చిన్న పిల్లలకు వివాహాలు చేసి వారి బాల్యాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సీడీపీవో సునీత, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని ముతుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఐసీడీఎస్ వేంపల్లె ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఫుడ్‌స్టాల్, బాల్య వివాహ రహిత భారతదేశం కోసం ప్రతిజ్ఞ చేశారు. 18ఏళ్ల వయసు నిండక ముందు వివాహాలు చేయడంతో సంసార జీవితాన్ని మోయలేక ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆడపిల్లలకు చిన్నవయసులో వివాహాలు చేయడం వల్ల మాతృ మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఆడపిల్లల భవిష్యత్తు బాగుండేలా సమాజంలో మార్పులకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫుడ్‌స్టాల్‌ను సీడీపీవో సునీత, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజరు నాగరత్న, తదితరులు పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. అక్కడికి విచ్చేసిన గర్భవతులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవిగా బిక్షాందేహీ మాతా 'అన్నపూర్ణేశ్వరి'

రాజంపేట అర్బన్, అక్టోబరు 17 ప్రభాతవార్త



దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నపూర్ణేశ్వరిగా లోకపావని దర్శనమిచ్చారు. స్థానిక అమ్మవారిశాలలో వాసవీమాత అన్నపూర్ణేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే చౌడేశ్వరి ఆలయం, సాధుకామాక్షమ్మ ఆలయాల్లో కూడా అన్నపూర్ణదేవి అలంకారం భక్తులను మంత్రముగ్దులను చేసింది. వెంకటరాజంపేటలో కనకదుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మన్నూరు ఉదయగిరి యల్లమ్మ ఆలయంలో శైలపుత్రికగా యల్లమ్మతల్లి దర్శనమిచ్చారు.

## మూడవ రోజు దేవి నవరాత్రులు

రామసముద్రం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని అమ్మవారి ఆలయాలు దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి. మంగళవారం ఉత్సవాలు 3వరోజు వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యాకాపరమేశ్వరీ అమ్మవారికి ప్రతిరోజూ పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు తెలిపారు. అదే విధంగా యంబాడి, గంపనపల్లె, కొండూరులోని శ్రీ చౌదేశ్వరీ అమ్మవారికు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమలరెడ్డిపల్లెలోని మారెమ్మ, జనార్ధనస్వామి, వాలీశ్వరస్వామి ఆలయంలో కూడా దసరా ఉత్సవాలకు ముస్తాబు అయ్యియి.

## గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారు

కన్యకాపరమేశ్వరీ ఆలయంలో పూజలు

మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు గాయత్రిదేవి అలంకరణలో పూజలు అందుకొన్నారు. దశరా మహోత్సవాల సందర్భంగా మూడు రోజులుగా జరుగుతున్న అమ్మవారి వారోత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఉభయదారులుగా పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యుల కుటుంబసభ్యులు వ్యవహరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు జరిగాయి. అదే విధంగా నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీ ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

సంబేపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



దసరా ఉత్సవాల్లో భాగంగా 3వ రోజైన మంగళవారం దేవరాయ నల్ల గంగమ్మ తల్లి అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ నిర్మాణకర్త మునగా మురళీ స్వామి, ఈవో కొండారెడ్డిల పర్యవేక్షణలో రోజుకో రూపంలో అమ్మవారు దర్శనమిస్తున్నట్లు తెలిపారు. తల్లి అనుగ్రహం కోసం భక్తులు నిత్యం ఉపవాసాలుంటూ పూజలు చేస్తున్నారు ఈ తల్లిని పూజిస్తే ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయన్నారు. ఈ తల్లిని స్మరించుకోవడం వల్ల మేధాశక్తి వృద్ధి చెందడంతో పాటు మధుర భాషణం, సమయస్ఫూర్తి, బుద్ధి, వాక్‌సిద్ధి, ఐశ్వర్యం, సంపద ప్రసాదిస్తుందని భక్తుల అపార నమ్మకం. గణపతి హోమం, నవగ్రహ హోమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## 1001 వడలతో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

బద్వేల్ అర్బన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వీధిలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో దసరా మహోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్వామివారికి తెల్లవారుజామునే పంచామృత అభిషేకం ఆకు పూజతో పాటు 1,001 వడలతో స్వామివారికి వడమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని కయాకర్పూరం సమర్పించుకున్నారు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ ఆలయ పూజారి ప్రదీప్ కుమార్ తో పాటు పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి వెండి కిరీటం వితరణ

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని విశ్వభారతి స్కూలు సమీపంలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి సర్వమంగళాదేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సుబ్రమణ్యం స్వామి వారికి రూ.లక్ష విలువ గల వెండి కిరీటం ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ ఆలయ శర్మకర్త మోహన్‌రెడ్డి, భూదేవమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామిలకు మంగళవారం అందజేశారు. ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ మాట్లాడుతూ దాతలు మరింత సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి ఉభయాలు చేయించుకోవాలనుకునే వారు స్వచ్ఛందంగా వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూర్యుడు, నాయక్, సుధాకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, శేషారెడ్డి, సుదర్శన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మరో ఆరునెలలో తీరనున్న రాష్ట్ర ప్రజల బాధలు

– మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

పులివెందుల, అక్టోబరు 17, ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలన్నీ మరో ఆరు నెలల్లో తీరిపోతాయని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. మంగళవారం శ్రీక్రిష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా పులివెందులలో ఉన్న శ్రీక్రిష్ణదేవరాయల విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిష్ణదేవరాయల కాలంలో రత్నాలు రాశులు పోసి అమ్మారని మనందరికీ తెలుసున్నారు. ప్రస్తుతం ఏపీ పరిస్థితి చూస్తే చాలా బాధగా ఉందన్నారు. మంచి పరిపాలన అందించే నాయకుడు మరో ఆరు నెలల్లో వస్తారన్నారు. శ్రీక్రిష్ణదేవరాయలు పులివెందులలో శ్రీరంగనాథస్వామి ఆలయాన్ని నిర్మించారన్నారు. పులివెందులలో 20వేలకు పైగా కాపు సామాజిక ఓట్లు ఉన్నాయని, ఇక్కడ అత్యధిక ప్రాధాన్యత బలిజలదే అన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే బలిజలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. పులివెందులలో జరిపే జాతర దారిని మూసేశారని, పాత సాంప్రదాయాలు, విధివిధానాలు పాటించకుండా అమ్మవారి విగ్రహం వెళ్లే దారిన మూసేయడం తగదన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ దారిని తెరిపిస్తామన్నారు. చంద్రబాబునాయుడు గండికోటలో పెద్ద శ్రీక్రిష్ణదేవరాయల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారని హామీఇచ్చారు.

## రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌రెడ్డిని కలిసిన చమర్తి జగన్‌రాజు

రాయచోటి రూరల్. అక్టోబరు 17, ప్రభాతవార్త:



రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డిని మంగళవారం రాజంపేట నూతన టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రమేష్‌కుమార్‌రెడ్డిని కలిసి స్వీట్లు తినిపించి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి మీలాంటి పెద్దల దీవెనలు ఉండాలని కోరారు. అలాగే గతంలో ఉమ్మడి కడప జిల్లా టీడీపీ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉన్న రమేష్‌కుమార్‌రెడ్డి సూచనలు, సలహాలు తీసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసి తనకు ఇచ్చిన జిల్లా అధ్యక్ష పదవికి న్యాయం చేస్తానని చెప్పారు. అనంతరం రాజంపేట పార్లమెంటు టీడీపీ అధ్యక్షులుగా నియమితులైన చమర్తి జగన్‌మోహన్‌రాజును సన్మానించి హార్ధిక శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టీడీపీ అధ్యక్షుడు భాను గోపాల్‌రాజు, రాజంపేట మండల టీడీపీ ఉపాధ్యక్షుడు సతీష్‌రాజు, టీడీపీ నాయకులు నాగేంద్ర, వెంకటేష్, రాంప్రసాద్ నాయుడు, జీవీ సుబ్బరాజు, నందకుమార్, నాయుడు, శేషారెడ్డి, దుర్గం ఆంజనేయులు, సుహైల్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి అలంకారంతో భక్తులకు దర్శమిచ్చిన అమ్మవారు



బద్వేల్ అర్బన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:

దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు దేవతి సురేంద్ర, సెక్రటరీ ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, ట్రెజరర్ దేవతి పెద్ద మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్ ఓబులశెట్టి చిన్న సుబ్బరాయుడు, వడ్లపూడి నాగభూషణం, తోపాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి తెల్లవారుజామున అభిషేకం సహస్రనామ అర్చన కార్యక్రమం తోపాటు పలు రకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు, అనంతరం రాత్రికి రాజరాజేశ్వరి దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ప్రత్యేక ఉభయ దాతలుగా కీ!!శే!! దేవతి నరసింహులు వారి సతీమణి కీర్తిశేషులు పిచ్చమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసా దాలను అందజేశారు, అనంతరం పలువురు ఉభయదారులు కు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశారదదేవి అలంకారంలో శ్రీవాసవిమాత

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారి శాలలో శ్రీశారదా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారని అమ్మవారి శాల అధ్యక్షుడు కృష్ణమూర్తి యువజన సంఘం అధ్యక్షుడు యాదళ్ళ వెంకటసుబ్బయ్య వారు తెలిపారు, మంగళవారం మూడవ రోజైన ఉభయ దాతలు దరిశ రామ చంద్రయ్య ధర్మపత్ని ప్రమీల, బింగి సుధాకర్ ధర్మపత్ని సావిత్రమ్మ, మదళ్ళ పల్లి నాగరాజు ధర్మపత్ని లక్ష్మీ పావని, అమ్మవారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముచ్చర్ల శేషయ్య, సుంకు పెద్ద సిద్దయ్య, సుంకు నాగేశ్వరరావు,మునుగనూరు వెంకటేశ్వర్లు అమరావతి బ్రహ్మం,అయ్యపు సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గజలక్ష్మిదేవి అలంకారంతో భక్తులకు దర్శమిచ్చిన మహాలక్ష్మిదేవ అమ్మవారు

బద్వేల్ అర్బన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం పోరుమామిళ్ల రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి దేవి ఆలయంలో అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు, పగలు ఉభయ దాతలుగా కి!!శే!! కొలపర్తి కృష్ణయ్య గుప్తా కుమారుడు బద్రీనారాయన కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అలాగే రాత్రి శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంతో మహాలక్ష్మి దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, ప్రత్యేక ఉభయ దాతలుగా సముద్రాల వెంకటసుబ్బారావు శ్రేష్టి కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, ఆలయానికి వచ్చిన ప్రత్యేక ఉభయ దారులకు ఆలయ కమిటీ అధ్యక్షులు పి,వి,ఎన్ ప్రసాద్ సెక్రటరీ కొలిశెట్టి రమేష్ తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు,పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మిదేవి అమ్మవారిని దర్శనం చేసుకొని కాయ కర్పూరం సమర్పించుకొని వారి మొక్కలను చేర్చుకున్నారు, ప్రత్యేక ఉబయదాతలుగా పబ్బతి సత్యనారాయణ కొప్పరపు శ్రీనివాసులు కనుమర్లపూటి మస్తాన్ రాజా పెసల సుబ్రమణ్యం బచ్చు సురేష్ దిండుకుర్తి సుబ్బరాయుడు, జూటూరు రవికుమార్ తోపాటు పలువురు ఉభయ దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ అవతారం అలంకారంతో భక్తులకు దర్శమిచ్చిన కోదండరామస్వామి

బద్వేల్ అర్బన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



దసరా ఉత్సవాలలో భాగంగా మూడవరోజు అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్ధన రావు, సెక్రెటరీ గుబ్బ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, జాయింట్ సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తులసి సుబ్రహ్మణ్యం, తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం అభిషేకం సహస్రనామార్చన తోపాటు పలు రకాల విశేష పూజలను నిర్వహించారు, రాత్రి శ్రీకృష్ణ అవతారంతో శ్రీ కోదండరామ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు ప్రత్యేక ఉభయ దాతలుగా కీ!!శే!! కుప్పం సుబ్బరాయుడు సతీమణి కీ!!శే!! గురవమ్మ కుమారుడు కె,వి సుబ్బారావు సతిమని శర్వాణి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరం డి. జయకుమార్ తులసి నరసింహ పలువురు ఉభయ దారులకు ఆలయ కమిటీ సభ్యులు విశేష పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చింతపండు ప్రాసెసింగ్ ద్వారా 10వేల కుటుంబాలకు లబ్ధి

లోకసభ స్పీకర్ ప్యానల్ ఎంపి మిథున్‌రెడ్డి

కురబలకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



అన్నమయ్యజిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని కురబలకోట వద్ద ఏర్పాటు చేసిన చింతపండు ప్రాసెసింగ్ క్లస్టర్ ద్వారా పదివేల కుటుంబాలు లబ్ధిపొందుతాయని రాజంపేట ఎంపి లోకసభ స్పీకర్ ప్యానల్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కురబలకోట వద్ద ఏర్పాటు చేసిన చింతపండు ప్రాసెసింగ్ క్లస్టర్‌ను తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌లతో కలసి ఎంపి మిథున్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ తంబళ్ళపల్లె నియోజకవర్గం వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ముఖ్యంగా వ్యవసాయం మీద ఈ ప్రాంత ఆధారపడి ఉందని పిటిఎంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్, ఇక్కడ చింతపండుప్రాసెసింగ్ యూనిట్లును రూ.5కోట్లతో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా తంబళ్లపల్లె నియోజకవర్గంలోనే కురబలకోట, పుంగనూరు నియోజకవర్గంలోని పుంగనూరు, చౌడేపల్లి, రామసముద్రం మండలాలకు చెందిన వారికి 1370స్వయం సహాయక సభ్యులు ఇక్కడ లబ్ధిపొందుతారని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుద్వారా చింతపండు ముడిసరుకు నుంచి వేరుచేసిన చింతపండు, పేస్ట్, చింతపండు క్యాండి, చింతపండు పౌడర్ తదితరు ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేయబడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ గిరీషాపిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1.25లక్షల మందికి ఇంటిపట్టాలను పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా 50వేల నుంచి 2లక్షల రుపాయల వరకు లబ్దిచేకూరిందని తెలిపారు. ఈ చింతపండు క్లస్టర్ ద్వారా ఏడాదికి 40వేల మెట్రిక్ టన్నులు చింతపండు ఉత్పత్తులను తయారు చేసి 100కోట్లు సంవత్సర ఆదాయం ఉంటుందని ప్రత్యక్షంగా, పరోక్షంగా 30వేల మందికి మహిళాగ్రూపులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హామీలకే పరిమితం అయ్యిందని జగనన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి పల్లెకు సిసిరోడ్లు, తారురోడ్లును నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్ర మైనార్టీ కమీషనర్ ఛైర్మెన్ ఇక్బాల్‌అహ్మద్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడి తులసి, ఆర్డీఓ ఎంఎస్.మురళి, నియోజకవర్గ కోఆర్డినేటర్ గంగాధర్, జడ్పిటిసి జ్యోతి, ఎంపిపి దస్తగిరిసాబ్, సర్పంచ్‌లు ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, నాగరత్న ఈశ్వర్, సుజాత, సులోచన, సోమిరెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, మార్కెట్ కమిటీఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, నియోజకవర్గంలోని జడ్పిటిసిలు, వైకాపా నాయకులు, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.